



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 09 | శుక్రవారం 15 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 09 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 FRIDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00


## జగన్ చేసిన మంచిని గుర్తు చేసుకుంటున్న ప్రజలు..



అమరావతి: జగన్ అధికారంలో లేకపోయిన ఆయన చేసిన మంచి పనులను రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో నిర్మించిన రిటైనింగ్ వాల్ గురించి ఇప్పుడు విజయవాడలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.అల్పపీడనం ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడంతో కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతోంది.కర్ణాటక నుంచి నీటిని దిగువకు వదులుతుండటంతో కృష్ణానది తీరాన ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గతంలో ప్రకాశం బ్యారేజీకి ఎప్పుడు వరదలు వచ్చినా... కృష్ణలంక ఏరియా మునిగిపోతుండేది. ముఖ్యంగా కృష్ణలంక, సీతమ్మదార, రాణిగారితోట వంటి ప్రాంతాలు నీటమయం అయ్యేవి. లక్షల క్యూసెక్కుల వరద వచ్చి పేదల ఇళ్లను ముంచేస్తుండేది. కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతున్న సమయంలో కృష్ణలంక ప్రజలను అక్కడ నుంచి తరలించి పునరావాస కేంద్రాలకు తరలించేవారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత అక్కడ ప్రజలు తమ ఇళ్లకు చేరుకునేవారు. అయితే గత జగన్ ప్రభుత్వం తీసుకున్న చొరవతో కృష్ణలంక ప్రజలకు శాశ్వత పరిష్కరం దక్కినట్టు అయింది.కృష్ణలంక ప్రజలను వరదలను నుంచి కాపాడటానికి కనకదుర్గ వారధి నుంచి కోటినగర్ వరకు 2.6 కిలోమీటర్ల పొడవునా రిటైనింగ్ వాల్‌ను నిర్మించింది అప్పటి జగన్ సర్కార్. 125 కోట్ల వ్యయంతో మూడు అడుగుల వెడల్పుతో 18 మీటర్ల లోతులో ర్యాఫ్ట్ పద్ధతితో, 8.9 మీటర్ల ఎత్తులో కాంక్రీట్ రిటైనింగ్ వాల్‌ను నిర్మించడం జరిగింది. ఇప్పుడు జగన్ నిర్మించిన ఆ రిటైనింగ్ వాల్ కృష్ణలంక ప్రాంత ప్రజలకు రక్షణగా నిలిచింది.భారీగా కురుస్తోన్న వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజీకి వర ఉధృతి పెరిగినప్పటికి రిటైనింగ్ వాల్ కారణంగా కృష్ణలంక ప్రాంత సురక్షింతంగా ఉన్నారు. దీంతో తీర ప్రాంత ప్రజలు జగన్‌ను చేసిన మంచి పనిని గుర్తు చేస్తున్నారు. జగన్ ముందు చూపు చొరవతో నిర్మించిన ఈ రిటైనింగ్ వాల్ వల్లే కృష్ణలంక ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం దొరికిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.

## పులివెందుల ఫలితం, మంత్రులకు చంద్రబాబు కీలక ఆదేశాలు..

అమరావతి: పులివెందుల జెడ్పీటీసీ టీడీపీ గెలిచింది. మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో పులివెందులతో పాటుగా ఒంటిమిట్ట జెడ్పీటీసీలను టీడీపీ దాదాపుగా ఏకపక్షంగా విజయం సాధించింది. ఈ ఎన్నిక లు అప్రజాస్వామికంగా జరిగాయని వైసీపీ ఆరోపిస్తోంది. మూడు దశాబ్దాల తరువాత పులివెందుల లో ప్రజాస్వామ్య బద్దంగా ఓటింగ్ జరిగిందని టీడీపీ చెబుతోంది. తాజా ఫలితాల పైన చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులతో మాట్లాడారు. కీలక వ్యాఖ్యలు చేసారు.పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్ధి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ గెలుపు పై పార్టీ అధినేత.. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా



పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని మంత్రుల కు చంద్రబాబు చెప్పుకొచ్చారు. పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసారన్నారు.పులివెందులలో గతం కంటే భిన్నంగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగిన కారణంగానే ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.

## 'ఓటు చోరీ' అనడం కాదు.. ఆధారాలివ్వండి : రాహుల్‌కు ఈసీ కౌంటర్



న్యూఢిల్లీ : దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది.ఈ క్రమంలో 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.''ఒక వ్యక్తి-ఒకే ఓటు'కు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదు" అని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా అభివర్ణించింది.ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు.

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ: నారా లోకేశ్

- ⇨పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల గెలుపు
- ⇨30 ఏళ్ల తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారన్న లోకేశ్
- ⇨తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత
- ⇨విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు
- ⇨భారీగా తరలివచ్చి మద్దతిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు



అమరావతి: కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.

### జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే

## అసహ్యం వేస్తోంది: అయ్యన్నపాత్రుడు



అమరావతి: పులివెందులలో ఓడారని జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు.ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. నామినేషన్లు కూడా వేయనీయకుండా పాలించారని చెప్పారు. "పులివెందుల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది? ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం. ప్రజాస్వామ్యవాదులంతా ఆ వ్యాఖ్యలను ఖండించాలి.సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. జగన్, వైకాపా నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో? రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైకాపా అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైకాపాకు 2 ప్రశ్నలు కేటాయిస్తాం. రాకపోతే ఆ 2 ప్రశ్నలు ఇతర పార్టీలకు ఇచ్చేస్తాం" అని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## ఒంటిమిట్ట, పులివెందులలో తెదేపా ఘన విజయం..

### చతికిలపడిన వైకాపా




కడప: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైకాపాకు ఘోర పరాభవం ఎదురైంది. ఫలితాల్లో తెదేపా అభ్యర్థి లతారెడ్డి ఘన విజయం సాధించారు. ఆమె 6,035 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు లభించాయి. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 11 మంది పోటీపడ్డారు. పులివెం దుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైంది.తెదేపా అభ్యర్థిని మంత్రి సవిత అభినందించారు. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఒకరోజు ముందే పులివెందులకు స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పులివెందుల కోటను బద్దలు కొడతామన్నారు. ఈ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**ఒంటిమిట్టలో తెదేపా విజయం**

ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించారు. ఈ ఉప ఎన్నికలో ముద్దుకృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా, .. వైకాపా అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో తెదేపా అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.




### పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నిక..

## వైకాపా పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు




అమరావతి: వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి వైకాపా దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని వైకాపా పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రీ పోలింగ్ అంశంపై ఈసీ నిర్ణయం తీసుకుంటుందని, ఈసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైకాపాకు ఘోర పరాభవం ఎదురైంది. పులివెందులలో తెదేపా అభ్యర్థి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు లభించాయి. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 11 మంది పోటీపడ్డారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైంది.ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించారు. ఈ ఉప ఎన్నికలో ముద్దుకృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా, .. వైకాపా అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో తెదేపా అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# జలవనరులను కాపాడుకోవడంలో సాగునీటి సంఘాల నాయకులు భాగస్వామ్యం కావాలి..




రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 14 : ఆంధ్ర ప్రదేశ్ ను కరవు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యమని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జల వనరులు, నీటిపారుదల అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సాగునీటి సంఘాల నాయకులతో అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. భూగర్భ జలాలు పెంచడానికి అధికారులు, సాగునీటి సంఘాల నాయకులు సంయుక్తంగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. సాగు, తాగునీటి చెరువులు, కాల్వలు అన్నింటిని నీటితో నింపాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న చెరువులు, కాల్వల మరమ్మతు పనులలో ఏపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జలవనరులను కాపాడుకోవడంలో సాగునీటి సంఘాల నాయకులు భాగస్వామ్యం కావాలన్నారు. భూగర్భ జలాలు పెంచితే పర్యావరణం మెరుగుపడుతుందన్నారు. పూడిక తీత పనులు పూర్తిగా చేయాలని, ఆయకట్టు చివరి భూములకు నీరందించడం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఆటో మిషన్ మోడ్ లో పని చేయాలన్నారు. వ్యవసాయ, జల వనరులశాఖ అధికారులు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. రిజర్వాయర్లు, కాల్వలు పొంగి పారితే నష్ట అపారంగా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జలవనరులు సంరక్షణ బాధ్యత అధికారులు, నీటి సంఘాల నాయకులదేనన్నారు. భారీ వర్షాలతో చెరువులు, పంట కాల్వలు దెబ్బ తినకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత సంఘాల నాయకులపై ఉందని



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. అనంతరం జల వనరులశాఖ అధికారులు, సాగు నీటి సంఘాల నాయకులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చెరువులు, కాల్వల మరమ్మతు పనులు అన్నింటిని సంఘాల నాయకులు పరిశీలించాలన్నారు. వర్షాల సమయంలో పొంగి పొర్లకొండ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. పంటల సాగు కొరకు అన్ని కాల్వలలో పుష్కలంగా నీరు విడుదలవుతున్నట్లు చెప్పారు. ఆయకట్టులోని ప్రతి చివరి భూమికి నీరందించాలన్నారు. నీటి విడుదల ఆధారంగా ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయంతోనే పంటల సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల సాగు చేయాలన్నారు. ఉద్యాన పంటలతో అధిక లాభాలు వస్తున్నాయని, మార్కెట్లోనూ డిమాండ్ ఉందన్నారు. అలాంటి లాభసాటి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఆ దిశగా రైతులను చైతన్య పరచాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జల వనరుల శాఖ ఎస్పీ అబూతలీమ్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 14 : బాపట్లలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భారీ వర్షాల కారణంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతీయ పండుగను నిర్వహించాలన్నారు. బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం సంబంధిత కళాశాల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. వర్షాలు వచ్చినప్పటికీ జాతీయ పండుగను వైభవంగా జరపాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారన్నారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్ ప్రదర్శన నిర్వహించే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. త్వరగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, తదితరులు ఉన్నారు.

# బాపట్ల కేంద్రం గా నే బాపట్ల జిల్లా కొనసాగాలి

## విన్నకోట సత్య ప్రసాద్




రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 14 : బాపట్ల కేంద్రం గా నే బాపట్ల జిల్లా కొనసాగాలని జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక భీమావారి పాలెంలోని ఓ ప్రాంతం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మార్పు విషయం లో ఎటువంటి పునరాలోచన కు ప్రభుత్వం కానీ, జిల్లా ల పునర్విభజన పై ఏర్పాటు అయిన మంత్రులు కమిటీ కానీ అవకాశం ఇవ్వకూడదని ఆయన సూచించారు. బాపట్ల లో ఉన్న వివిధ సంస్థ లు, అసోసియేషన్ లు, విద్యావం తులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీ లు కలిసి మంత్రులు కమిటీ కి జిల్లా కేంద్రం కొనసాగించాల్సిన అవసరం పై పునరాలోచన చెయవలసిన అవసరం ఎంతైనా ఉందని, అవసరమైతే మా న్యాయవాద మిత్రబృందం ముందు0తుందన్నారు. జిల్లా కేంద్రం గా బాపట్ల కచ్చితంగా కొనసాగుతుంది అని, అందుకు అన్ని విధాలా కృషి చేస్తామని, బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు బాపట్ల శాసన సభ్యులు బాపట్ల ప్రజలు కి హామీ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీస్ కవాతు మరింత..

# సుందరంగా నిర్వహించాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 14 : స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కవాతును మరింత సుందరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కవాతు బృందానికి తెలిపారు. గురువారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం వద్ద జరిగిన పంద్రాగస్టు కవాతు సాధన ప్రక్రియను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కవాతు నిర్వహణ, ఆడిటోరియంలో లోపల, వెలుపల తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించి పోలీస్ కవాతు సాధనను నిర్వహించారు. ముందుగా సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్‌ను పరిశీలించారు. పెరేడ్ నిర్వహించే పోలీస్ సిబ్బంది, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు కలగకుండా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంను వేదికగా ఖరారు చేసినట్లు తెలిపారు. పోలీస్ కవాతు సాధన సుందరంగా నిర్వహించారని కొనియాడారు. కవాతు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ, ఐక్యతతో మరింత సుందరంగా పంద్రాగస్టు కవాతును నిర్వహించాలని సూచించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన డానికి విచ్చేసే అతిథులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం కలిగి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శకటాలు వరుస క్రమంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఆడిటోరియం లోపల, వెలుపల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు, ఆర్.ఐ లు షేక్.మౌలుద్దీన్, టి.శ్రీకాంత్, కవాతు సిబ్బంది పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లాను సశాస్త్రీయంగా కొనసాగించాలి

## మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 14 : పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిపదికన ఏర్పాటైన బాపట్ల జిల్లాను సశాస్త్రియంగా కొనసాగించాల్సిన అవశ్యకత, బాధ్యత నేటి పాలకుల మీద ఉన్నదని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. బాపట్ల జిల్లా వల్ల తనకు వ్యక్తిగత ప్రయోజనాలు ఏమి లేవని, బాపట్ల ప్రాంత సమిష్టి ప్రయోజనాలు జిల్లాతో ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. పార్లమెంటు కేంద్రం గా ఉన్న బాపట్ల ను జిల్లా కేంద్రంగా ప్రకటించిన చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎట్టి పరిస్థితుల్లోనూ బాపట్లను జిల్లా కేంద్రంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జిల్లాగా ఏర్పాటై అన్ని హంగులను సమకూర్చుకుంటున్న సంధి సమయాన జిల్లాకు నష్టం కలిగేవిధంగా ఎలాంటి మార్పులను ప్రతిపాదించినా వాటిని జిల్లా ప్రజలు వ్యతిరేకిస్తారని, తాము కూడా ప్రజాపక్షాన నిలిచి పోరాడుతామని స్పష్టం చేశారు. కొత్త జిల్లాలపై సమీక్ష జరుగుతున్న ఈ తరుణంలో బాపట్ల జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఎంతో బాధ్యతాయుతంగా, అంకితభావంతో పని చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. మరీ ముఖ్యంగా బాపట్ల పార్లమెంటు భౌగోళిక హద్దులలో స్వల్ప మార్పులతో ఏర్పాటైన బాపట్ల జిల్లా హద్దులను మళ్లీ పరిశీలించాల్సి వస్తే, భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజనను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తో దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. బాపట్ల పార్లమెంటు పరిధిలోని సంతనూతలపాడు, అద్దంకిలను ఒంగోలులో కలపాల్సి వస్తే, గతంలో బాపట్ల పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతిపాడు పొన్నూరులను తిరిగి బాపట్ల జిల్లాకు అనుసంధానం చేస్తే జిల్లా పరిపుష్టిగా బలంగా ఉంటుందన్నారు.

# కష్టాల్లో ఉన్న ప్రజలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి: ఆర్డిఓ గ్లోరియా



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 14 : విపత్తులు వచ్చిన సమయంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను ప్రతి ఒక్కరూ ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆర్డిఓ గ్లోరియా పిలుపునిచ్చారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజన కుటుంబాలకు ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా ఆహార పొట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శయూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసి పేదలను ఆదుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఏటువంటి పనులు చేసుకోలేని పేదలకు ఆహార పొట్లాలు అందించి వారి ఆకలి తీరుస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులను అభినందిస్తున్నామన్నారు. తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేదుడుగా నిలుస్తున్నారు. మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తున్న స్నేహితులను అభినందిస్తున్నామని, తమ చేతుల మీదుగా పేదలకు ఆహార పొట్లాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, యాలవల శ్రీనివాసరావు, తన్నీరు గోపి, షేక్ సుభాని, సిహెచ్ వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, శ్రీనివాసరావు, కే రవి తదితరులు పాల్గొన్నారు.

# పి.మల్లవరంలో పొలంబడి కార్యక్రమం

తాళ్లరేవుఆగస్టు 14 : తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ లో రైతు దడాల సత్తికొండ పొలం లో జరిగింది, ఈ సందర్భంగా తాళ్ళరేవు మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి మాట్లాడుతూ మల్లవరం పంచాయతీ పరిధిలోని ఎంపిక చేసిన 30 మంది రైతులు క్రమం తప్పకుండా వారం వారం అవగాహన కార్యక్రమం కు హాజరుకావాలని కోరారు, అదేవిధంగా రైతులు అందరూ పంట చేలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటాకి అనుగుణంగా అధికారుల సూచనలు పాటించాలన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు ధూళిపూడి వెంకటరమణ (బాబి), నిమ్మకాయల మూర్తి, బల్ల చిరంజీవి, నేతల నాగార్జున, వ్యవసాయ సిబ్బంది గౌతమి, జ్యోతి ప్రియాంక, మొండి భవానీ, భవానీ, తదితరులు పాల్గొన్నారు



# ఆగస్టు 23 నుంచి 25 వరకు ఒంగోలులో సీపీఐ రాష్ట్ర మహాసభలు

## పెడల్ కాస్ట్రో జయంతి సందర్భంగా నివాళి : సీపీఐ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు విడుదల



సామర్లకోటఆగస్టు 14 : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 28 వ మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఈ నెల 23 నుంచి 25 వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు వెల్లడించారు. రాష్ట్ర మహాసభల్లో స్మార్ట్ మీటర్లు, ఇళ్లపట్టాలు పోరాటం తదితర అంశాలపై చర్చించి రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేయనున్నట్టు ఆపేర్కొన్నారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో పట్టణ కార్యవర్గ సమావేశం మడగల రమణ అధ్యక్షతన జరిగింది ముందుగా క్యూబా విప్లవకారుడు అధ్యక్షుడు పెడల్ కాస్ట్రో శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం సీపీఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తమకు ఇష్టమొచ్చినట్టు ప్రభుత్వ భూములను పంచుతోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగంలోని నవరత్న సంస్థలలో విశాఖ ఉక్కు కర్మాగారానికి కాకుండా ప్రయివేటు మిట్టల్ సంస్థకు బొగ్గగనులు ఇవ్వాలని జిల్లాలోని ప్రజాప్రతినిధులు కేంద్రాన్ని కోరడం దుర్మార్గమని పేర్కొన్నారు. స్టీలు ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఐ మరింత గట్టిగా పోరాడుతుందని పేర్కొన్నారు.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కాకినాడ జిల్లా అభివృద్ధికి ఎటువంటి స్పష్టమైన ప్రణాళికలు రూపొంద లేదని దుయ్యబట్టారు. నగరం నడిబొడ్డున మురికివాడలు పెరిగాయి. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదని గుర్తు చేశారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు.నగరంలో గూడు లేని పేదలను గుర్తించి తక్షణమే రెండు సెంట్ల స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండు చేశారు. నగరం చుట్టపక్కల వేల సంఖ్యలో టిడ్కో ఇళ్లు ఖాళీగా ఉన్నాయని, అక్కడ తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు అందించాలనే డిమాండుతో భారీ పోరాటాలను సిద్ధమవుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె బోడకొండ, పట్టణ కార్యదర్శి పి సత్యనారాయణ, అర్జునరావు సూరిబాబు కిషోర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 18న కాకుళవరపు శత జయంతి వేడుకలు



కాకినాడ ఆగస్టు 14 :వ్యవసాయ శాఖ విశ్రాంతి అధికారి స్వర్గీయ కాకుళవరపు వెంకట సూర్య రామకృష్ణ రావు శతజయంతి వేడుకలు ఈనెల 18వ తేదీన రాజమండ్రిలో నిర్వహిస్తున్నట్లు ఆయన కుమారులు వెంకోబారావు తెలిపారు. సింహాచలం లో 1928లో జన్మించిన రామకృష్ణారావు కాకినాడ అచ్చుతాపురం గేట్ దగ్గర ఉన్న బంగారు బిల్డింగ్స్ వీధిలో నివాసం ఉండేవారు. ఎంతో సౌమ్యులు ఆధ్యాత్మిక చింతనాపరులు అయిన రామకృష్ణారావు 1941లో శేషమ్మను వివాహమాడారు. సుమారు ఆరడుగుల పైనే ఉన్న రామకృష్ణారావు కాకినాడ మధ్వసభలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల విజయవంతనికి ఎంతో కృషి చేసేవారు. వీరికి ఐదు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న సమయంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించడమే కాక అందరికీ చేదోడు వాదోడుగా ఉండే వారు. యాతగిరి ,హలంబరి ,కాకుళవరపు మరియు మధ్వ కుటుంబాలలో ఈ వేడుకలు జరిగినా అగ్రస్థానం ఈ దంపతులకు ఇవ్వడం ఒక ఆచారం గాను, అలవాటుగాను, సెంటిమెంట్ గానూ అందరూ భావిస్తూ ఉంటారు. ఆలయ దర్శనాలు మరియు యాత్రలు చేయడం దంపతుల నిత్యజీవితంలో ఒక భాగంగా ఉండేది అనడంలో అతిశయోక్తి లేదు. బదిరి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రం కూడా దర్శించి వచ్చారు. మడి ఆచారాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాక నిత్యము సంధ్యావందనము, దేవతార్చన క్రమం తప్పకుండా చేసేవారు. మఠ పీఠాధిపతులు వచ్చినప్పుడు వారిని దర్శించుకుని పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముద్ర దారుణ చేయించుకోవడానికి రామకృష్ణ రావు దంపతులు ఇరువురు ఎంతో శ్రద్ధ చూపించేవారు. ప్రతి ఇంటిలోనూ పెద్ద దిక్కుగా ఉంటూ ఈ దంపతులు అనేక మంచి విషయాలను బోధిస్తూ సన్మార్గంలో నేటి తరాన్ని నడిచే విధంగా ఎంతో కృషి చేశారు .నిత్యము సైకిల్ తొక్కే రామకృష్ణారావు ఏనాడు ఆర్భాటాలకు హంగులకు పోలేదు .సామాన్య జీవితాన్ని గడుపుతూ అందరికి ఆదర్శంగా నిలిచి ఉన్నారు .పిల్లలను విద్యా రంగంలో ఉన్నత విద్యలు అభ్యసించేందుకు ఎంతో కృషి చేశారు వారంతా నేడు స్థిరపడ్డమే కాక ఆధ్యాత్మిక రంగ వారసులుగా సమాజంలో ఉండడమే కాక తల్లిదండ్రులు చూపిన మార్గంలో నిత్యము పయనిస్తూ వారి వంశీకులను కూడా ఇదే మార్గంలో పయనించే విధంగా ప్రత్యేక తీసుకోవడం అభినందనీయం. జ్యోతిష్య పండితులు ప్రముఖ మధ్వా పురోహితులు స్వర్గీయ యాతగిరి వెంకట కృష్ణమూర్తి ఆచార్ చేపడుతున్న ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో రామకృష్ణారావు పాత్ర ప్రముఖంగా ప్రస్తావించదగ్గ విషయం .గురువుల నామస్మరణ మహిమపై ప్రచురించిన రెండు గ్రంథాల సమయములో విషయపరిజ్ఞానంపై ఇరువురు సమాలోచన చేసేవారు. అప్పటి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి వి ఆర్ కె ప్రసాద్ ప్రశంసలు కూడా రామకృష్ణారావు పొందడం ఆయన లో ని భక్తి తత్వానికి మరియు అంకితభావానికి నిదర్శనం. రామకృష్ణారావు వంటి గొప్ప దార్శికుడు అనడంలో అతిశయోక్తి లేదు. .నేటికీ తండ్రి మాటను ఆచరణలోకి పేట్టడం అంటే వారి పట్ల ఉన్న భక్తి భావానికి గౌరవానికి నిదర్శనం. వివరాల ను వేముగంటి రామ నరసింహ రావు, డాక్టర్ వై వి పరశురామ్, యాతగిరి మద్వేష్ తెలిపారు

# దానగుణంతో అమితానందం




కాకినాడ ఆగస్టు 14 : సమాజ సేవలో ప్రధానమైనది మానవ సేవ అని తోటి మనిషికి సేవ చేయడంలో కలిగే ఆనందం ఎనలేనిదని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో విశ్రాంతి తాసిల్దార్ రేలంగి బాపిరాజు సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిని గ్రహించడంలో, మంచి పనిని చేయడంలో దాతృత్వం దాగి ఉందన్నారు. తాసిల్దారుగా రిటైర్ అయిన తర్వాత వచ్చే పెన్షన్ నుండి ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్న బాపిరాజు సేవా తత్పరత అభినందనీయమని వెంకటేశ్వరరావు తెలిపారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,డాక్టర్ శిరీష ,ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్





మంగళగిరి ఆగస్టు 14 : మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఎంఎస్ఐడీసీ) ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు చిన్న కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరి పట్టణం గౌతమ్ బుద్ధ రోడ్ లోని చిల్లపల్లి నాగేశ్వరరావు పార్వతిల కల్యాణ మండపంలో జరిగిన నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు చాముండేశ్వరి, సాయి వివేక్ లను ఆశీర్వదించారు. కాబోయే దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కూటమి నేతలు పాల్గొన్నారు.

# 'శ్రీ అగస్త్య'లో అలరించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



కాకినాడ ఆగస్టు 14 : కాకినాడ శాంతినగర్ లో గల శ్రీ అగస్త్య వశిష్ట క్యాంపస్ లో గురువారం ఉదయం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అట్టహాసంగా ఆనందోత్సహాల నడుమ కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. శ్రీ అగస్త్య విద్యాసంస్థల సీనియర్ ఉద్యోగి అల్లుమల్లు ఏలియా, అకడమిక్ డైరెక్టర్ దొడ్డిపట్ల శ్రీ పల్లవి, ప్రిన్సిపాల్ వి.లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బయాలజీ టీచర్ ఎస్.పద్మజ లు మాట్లాడారు. శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డి.యన్.ఆర్) మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో చిన్నతనం నుండే వాటిపట్ల అవగాహన కల్పించే నిమిత్తం ఇటువంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# "78 ఏళ్ల స్వతంత్ర భారతం - స్వప్నాలు - సాకారాలు" అనే అంశంపై సదస్సు

## ముఖ్యవక్తగా హాజరుకానున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు

కాకినాడ ఆగస్టు 14 : రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గం కు కాకినాడ కచేరిపేట యుటిఎఫ్ హోం లో "78 ఏళ్ళ స్వతంత్ర భారతం – స్వప్నాలు – సాకారాలు" అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు ముఖ్యవక్తగా ప్రసంగిస్తారని, ఈ సదస్సు కి అందరూ ఆహ్వానితులే అని ఒక ప్రకటన లో తెలిపారు.


# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు




రాజమహేంద్రవరం ఆగస్టు 14 : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం... వారి కుటుంబం అభివృద్ధి చెందుతాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో బీసీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ పొందిన సుమారు 200 మంది మహిళల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నగరంలోని మహిళల కోసం వివిధ ప్రాంతాల్లో ఐదు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నారాయణపురం, తుమ్మలోవ, దబ్బా వారి సత్రం, మున్సిపల్ కాలనీ ప్రాంతాల్లో సుమారు 628 మంది మహిళలు కుట్టు మిషన్లో శిక్షణ పొందు తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త సెంటర్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అర్హత కలిగిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని గత ఏడాది దీపావళిని నుంచి అందించడం జరుగుతొందని గుర్తు చేశారు. అయితే గ్యాస్ సబ్సిడీ జమ విషయంలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను అధిగ మించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సబ్సిడీ సొమ్ము ఇవ్వడం కంటే గ్యాస్ సిలిండర్ అందించేందుకు యోచన చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు... సహకారాన్ని మహిళలు అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా వై శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. 13 వ డివిజన్ ఇంచార్జ్ కప్పల వెలుగు కుమారి అధ్యక్షతనజరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో భూప్రకంపనలు.. ఓ వైపు వర్షం, మరోవైపు భూకంపం



హైదరాబాద్: వికారాబాద్ జిల్లాలో ఇవాళ తెల్లవారుజామున భూమి స్వల్పంగా కంపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఉదయం 4 గంటల ప్రాంతంలో పరిగి మండలం భాషిరెడ్డిపల్లి సహా పలు గ్రామాల్లో కొన్ని సెకన్ల పాటు భూప్రకంపనలు సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. భారీ వర్షం కురుస్తున్న సమయంలో భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, దీని తీవ్రత, ఇతర వివరాలు ఇంకా అధికారికంగా తెలియాల్సి ఉంది.వికారాబాద్ జిల్లాలో భూప్రకంపనలు అలజడి సృష్టించాయి. ఇవాళ ఉదయం 4 గంటల ప్రాంతంలో పరిగి మండల పరిధిలోని పలు గ్రామాల్లో భూమి కంపించిందని స్థానికులు చెబుతున్నారు. ప్రధానంగా భాషిరెడ్డిపల్లి ప్రాంతంలో తెల్లవారుజామున కొన్నిసెకన్ల పాటు భూమి కంపించని అంటున్నారు. ఓ వైపు జోరుగా వర్షం కురుస్తుండగా.. మరోవైపు భూమి స్వల్పంగా కంపించటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే భూకంప తీవ్రత తదితర వివరాలు తెలియాల్సి ఉంది.గతంలో కూడా వికారాబాద్ జిల్లాలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. 2024 ఫిబ్రవరిలో వికారాబాద్ జిల్లాలో 2.5 తీవ్రతతో స్వల్ప భూకంపం వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ నిర్ధారించింది. 2022లో కూడా జిల్లాలోని పరిగి మండలంలో భూమి కంపించిన సంఘటనలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం సాధారణంగా తక్కువ భూకంపాలు వచ్చే జోన్ %××% పరిధిలోకి వస్తుంది. అయినప్పటికీ.. అప్పుడప్పుడు స్వల్ప తీవ్రతతో కూడిన భూ ప్రకంపనలు నమోదవుతూ ఉంటాయి. గతేడాది డిసెంబర్‌లో ములుగు జిల్లాలో 5.3 తీవ్రతతో కూడిన భూకంపం నమోదైంది. గత 50 ఏళ్లలో రాష్ట్రంలో ఇదే అతి పెద్ద భూకంపంగా అధికారులు గుర్తించారు. దీని ప్రభావం తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా కనిపించింది.ఈ భూకంపం కారణంగా గోదావరి నది లోపల భూమి కంపించింది. ములుగు భూకంపం జరిగిన మూడు రోజుల తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాలో 3.0 తీవ్రతతో మరో స్వల్ప భూకంపం వచ్చింది. 2024 ఫిబ్రవరిలోనూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 3.5 తీవ్రతతో భూకంపం నమోదైంది. గతంలో రామగుండం ఉత్తర ప్రాంతంలో 4.8 తీవ్రతతో కూడిన భూకంపం సంభవించింది. ఈ తరహా స్వల్ప భూకంపాలు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించనప్పటికీ, స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. భూ ప్రకంపనల సమయంలో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఇంట్లో ఉంటే బలమైన వస్తువల కింద తలదాచుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థలు సూచిస్తున్నాయి.

# కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం..

## తెలంగాణలో ఆ 9 దేవాలయాలకు మహర్దశ..



హైదరాబాద్: తెలంగాణ దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధికి.. భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో.. తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు కేటాయించింది. మంత్రి కొండా సురేఖ ఈ పథకాలను ప్రకటించారు. ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలుపెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.%తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు., ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించనున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు.. మ తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది.దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. హైదరాబాద్‌లోని బొగ్గులకుంట ఎండోమెంట్ ఆఫీసులో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ, కడ్తాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.ఈ చర్యల ద్వారా దేవాదాయ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే.. దేవాదాయ శాఖలో ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడానికి ఈ-ఆఫీసు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నూతన విధానం వల్ల పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు దేవాదాయ శాఖలో మరింత జవాబుదారీతనాన్ని, సమర్థతను పెంచే అవకాశాలు ఉన్నాయి.

# హైదరాబాద్-శ్రీశైలం 'ఎలివేటెడ్ కారిడార్'..

## కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్, ఇక ఘాట్ రోడ్ల తిప్పలుండవ్..!



హైదరాబాద్: హైదరాబాద్-శ్రీశైలం మధ్య రూ. 7,668 కోట్లతో నాలుగు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. నల్లమల అటవీ ప్రాంతం మీదుగా 54.915 కిలోమీటర్ల మేర ఈ రహదారి ఉండనుంది. ఇందులో 45.19 కిలోమీటర్లు ఎలివేటెడ్ మార్గం. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం 45 నిమిషాల వరకు తగ్గుతుంది. పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది.హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో నాలుగు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 7,668 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. నల్లమల అటవీ ప్రాంతం, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఏరియా మీదుగా ఈ కారిడార్ నిర్మించనుండటం వల్ల పర్యావరణపరంగా కొన్ని సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే, అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని స్వల్ప మార్పులతో ఈ ప్రాజెక్టుకు త్వరలోనే కేంద్రం తుది ఆమోదం తెలిపే అవకాశముంది.ప్రతిపాదిత రహదారి పొడవు 54.915 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ రహదారి పొడవు 45.19 కిలోమీటర్లు కాగా, మిగిలిన 9.725 కిలోమీటర్ల మేర సాధారణ రోడ్డు ఉంటుంది. ఈ రహదారిని దాదాపు 30 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. వన్యప్రాణులు సంచరించే ప్రాంతాల్లో 300 మీటర్ల మేర వయాడక్ట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం 45 నిమిషాల వరకు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి నుంచి ప్రారంభమై అమ్రాబాద్ మండలం మన్ననూరు, కుంచోనిమూల, దోమలపెంట గ్రామాల మీదుగా శ్రీశైలం పాతాళగంగ వరకు ఈ రహదారి విస్తరిస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా దోమలపెంట-శ్రీశైలం మధ్య కృష్ణా నదిపై ఒక ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జిని కూడా నిర్మించనున్నారు. ప్రస్తుతం ఇరుకైన, ప్రమాదకరమైన ఘాట్ రోడ్లు, మలుపుల వల్ల వాహనాలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఈ కొత్త కారిడార్ వల్ల ప్రయాణం సురక్షితంగా, వేగంగా ఉంటుంది. అంతేకాకుండా, నల్లమల అడవిలో వన్యప్రాణులు రహదారి ప్రమాదాల బారిన పడకుండా ఇది సహాయపడుతుంది .హైదరాబాద్-శ్రీశైలం మార్గం పర్యాటకానికి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ మార్గంలో శ్రీశైలం డ్యామ్, పుణ్యక్షేత్రంతో పాటు ఫర్హాబాద్ వ్యూ పాయింట్, టైగర్ సఫారీ వంటి పలు పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. కొత్తగా నిర్మించనున్న ఐకానిక్ వంతెన పర్యాటకులకు అదనపు ఆకర్షణగా నిలవనుంది. తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ తర్వాత అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఇది ఒకటి. పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణను చేపట్టారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంరవాణా, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త.. ఇకపై ఉచితంగానే, టీటీడీ మరో కీలక నిర్ణయం



అమరావతి : తాళ్లపాక అన్నమాచార్య కీర్తనలను యువతకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులకు సూచించారు. ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అన్నమయ్య జిల్లా తాళ్లపాకలోని శ్రీ సిద్ధేశ్వరస్వామివారి ఆలయంలో ఆగష్టు 14 నుంచి 16 వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.తాళ్లపాక అన్నమాచార్య కీర్తనలను యువతకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో జె. శ్యామలరావు అధికారులకు సూచించారు. టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. టీటీడీ పరిపాలనా భవనంలోని కార్యనిర్వాణాధికారి ఛాంబర్‌లో టీటీడీ జేఈవో వి వీరబ్రహ్మంతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూకు హిందూ ధార్మిక్ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి కె. రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. సి. లత, ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి ఆకెళ్ల విభీషణ శర్మ పాల్గొన్నారు.'అన్నమయ్య కీర్తనలపై ప్రాంతీయ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించి యువతను భాగస్వామ్యం చేయాలి. తద్వారా అన్నమయ్య కీర్తనలను మరింతగా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లవచ్చు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తిస్తూ వాగ్గేయ కారుడు అన్నమయ్య 14, 973 కీర్తనలను ఆలపించారని, ఇందులో 4,850 కీర్తనలను ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ రికార్డు చేసి 4,540 కీర్తనలను మాత్రమే అప్ లోడ్ చేశారు.. మిగిలిన కీర్తనలను కూడా సకాలంలో రికార్డ్ చేసి ఉచితంగా భక్త ప్రపంచానికి అందించేలా చర్యలు తీసుకోవాలి. అన్నమయ్య కీర్తనలను మరింతగా భక్తులకు, ముఖ్యంగా యువతకు అందించి, ప్రాచుర్యంలోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా యూట్యూబ్ ఛానల్ కు తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలి. టీటీడీ నిబంధనల మేరకు నవతరం గాయకులతో అన్నమయ్య కీర్తనలను రికార్డ్ చేసే అంశాన్ని పరిశీలించాలి. కాలానుగుణంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా డిజిటల్ వ్యవస్థ ద్వారా అన్నమయ్య కీర్తనలను నవతరానికి అందించేందుకు చర్యలు తీసుకోవాలి' అని ఈవో శ్యామలరావు సూచించారు.ఆగష్టు 15న నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో వేదికను అందంగా ముస్తాబు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. జాతీయ జెండా వందనం అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఐదు గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేస్తారు. టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులు, ఉద్యోగుల పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు.'అన్నమయ్య జిల్లా తాళ్లపాకలోని శ్రీ సిద్ధేశ్వరస్వామివారి ఆలయంలో ఆగష్టు 14 %-% 16వ తేదీ వరకు పవిత్రోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆగష్టు 14న పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణం, గ్రంధి పవిత్ర పూజ నిర్వహిస్తారు' అని తెలిపారు.'ఆగష్టు 15న విష్వేశ్వరపూజ, యాగశాల పూజ, వేదికార్చన, పరివార దేవతలకు గ్రంధి పవిత్ర సమర్పణ, నివేదన, హారతి, లఘు పూర్ణాహుతి చేపడతారు. ఆగష్టు 16న పవిత్ర సమర్పణ, నిత్య పూజ, వేదికార్చన, నిత్య హెూమం, పట్టు పవిత్ర పూజ, మహా పూర్ణాహుతి, పవిత్రవితరణ, స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల ఊరేగింపు జరుగనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథలు, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు' అని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

# ఏపీలో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు.. వరుసగా 4 రోజులు, ఫుల్ లిస్ట్ ఇదే




అమరావతి :భారీ వర్షాల కారణంగా ఆంధ్రప్రదేశ్ అతలాకుతలమైంది. ప్రభుత్వం అప్రమత్తమై పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఆగస్టు నెలలో విద్యార్థులకు వరుస సెలవులు కలిసొచ్చాయి. స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీకృష్ణాష్టమి, వారాంతపు సెలవులతో పాటు వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి సెలవులు కూడా రావడంతో విద్యార్థులు పండగ చేసుకుంటున్నారు. ఈ నెలలో మొత్తం పది రోజులకుపైగా సెలవులు వచ్చాయి.%ఏపీని భారీ వర్షాలు ముంచెత్తాయి.. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కొన్ని జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. రాబోయే మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి.. రోడ్లు నదుల్లా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరదలు కూడా వస్తున్నాయి.గుంటూరు జిల్లాలో వర్షాలతో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అప్రమత్తమయ్యారు. ఇవాళ జిల్లాలోని అన్ని స్కూల్స్, కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లాల్లో కూడా విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. ప్రజలు అవసరం లేకపోతే బయటకు రావద్దని ఆమె సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని తెలిపారు. మిగిలిన జిల్లాల్లో కూడా వర్షాలు, వరదల్ని బట్టి స్కూళ్లకు, విద్యా సంస్థలకు సెలవులపై నిర్ణయం తీసుకుంటున్నారు. అయితే పలు జిల్లాల్లో వర్షాల దెబ్బకు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో వరుసగా నాలుగు రోజులు సెలవులు వచ్చాయి.ఆగష్టు 15, ఆగష్టు 16, ఆగష్టు 17న వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. ఆగష్టు 15వ తేదీ శుక్రవారం కావడంతో స్వాతంత్ర్య దినోత్సవం సెలవుగా ఉంది. ఆ తరువాత ఆగష్టు 16వ తేదీ శనివారం శ్రీకృష్ణాష్టమి సెలవు వచ్చింది. ఇక ఆగష్టు 17వ తేదీ ఆదివారం కావడంతో మరో సెలవు వచ్చింది. అంటే విద్యార్థులకు ఆదివారం వరకు సెలవులు ఉన్నాయి.. మళ్లీ సోమవారం నుంచి స్కూళ్లు, విద్యా సంస్థలు ప్రారంభం అవుతాయి. ఈ నెల 24న ఆదివారం సెలవు కాగా ఈ నెల 27న వినాయక చవితి సెలవు దినం.. ఈ నెల 31న ఆదివారం వచ్చింది. మొత్తంగా చూస్తే ఈ నెలలో విద్యార్థులకు పదిరోజులు సెలవులు వచ్చాయి.గత వారం కూడా వరుసగా మూడు రోజులు సెలువులు వచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్ట్ 8వ తేదీ వరలక్ష్మి వ్రతం కావడంతో సెలవు ప్రకటించారు. అలాగే ఆగస్ట్ 9న రాఖీ పౌర్ణమి కావడం, రెండో శనివారం కూడా వచ్చింది. అలాగే ఆగస్ట్ 10వ తేదీ ఆదివారం సెలవు కావడంతో.. ఇలా వరుసగా మూడు రోజులు సెలవులు ఉన్నాయి. ఈ నెలలో విద్యార్థులకు కేవలం మూడు వారాలు మాత్రమే స్కూళ్లు, విద్యా సంస్థలు జరిగాయి. ఈ వర్షాల కారణంగా మరో ఒకటి, రెండు సెలవులు వచ్చాయి.. మొత్తానికి ఏపీలో విద్యార్థులు వరుసగా సెలవులతో పండగ చేసుకున్నారు.

# అంతకంతకూ పెరుగుతున్న వాగు వరద ఉధృతి.. ఒడ్డు చివర పెళ్లికొడుకు.. ఇంతలో..!



హైదరాబాద్: పెళ్లి వేడుకకు అన్ని సిద్ధం చేశారు. పెళ్లి కూతురు ముస్తాబై కూర్చింది.. అయ్యగారు సిద్ధంగా ఉన్నారు.. కానీ.. వరుడు ఇంకా రావడం లేదు. వెళ్లి చూసేసరికి ఊరి శివారులోని వాగు ఉధృతంగా పొంగిపొర్లుతోంది. ఒడ్డు చివర పెళ్లికొడుకు వాగు దాటలేక నిలబడిపోయాడు. చుట్టుపక్కల వాళ్లు ఇప్పుడు దాటొద్దు.. ప్రమాదం అంటూ హెచ్చరిస్తున్నారు. కానీ ముహూర్తం దగ్గరపడుతోంది. ఇంతలో పెళ్లికొడుకు.. పెళ్లి సమయం దగ్గరపడుతుంది. వెళ్లి తీరాలంటూ ముందుకు అడుగులు వేశాడు. పక్కనే ఉన్నవారంతా చేసేదీ లేక ప్లాన్ మార్చేశారు. ఒక్కసారిగా ఎవరో పెళ్లి కొడుకును భుజాన ఎత్తుకుంటే, ఇంకొందరు చుట్టూ కాపలాగా.. ఉప్పొంగుతున్న వాగు నీటిలో నుంచి ఒక్కొక్క అడుగు ముందుకు కదిలారు. చుట్టూ వర్షపు శబ్దం, నీటి మోత, బంధువుల హోరున కేకలు.. అన్నీ కలిసిపోయి సినిమా క్లైమాక్స్ సీన్‌లా మారిపోయింది.కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలో పెళ్లి వేడుకను కాసేపు వరద అడ్డుకుంది. జగిత్యాల జిల్లా గుంజపడుగు గ్రామానికి చెందిన కొమురు మల్లుకు, గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన టేకు భాగ్యకు వివాహం నిశ్చయమైంది. బుధవారం(ఆగస్టు 13) ముహూర్తం నిర్ణయించారు. పెళ్లి వేడుక కోసం వరుడి తరుపున బంధువులు, గ్రామస్తులు వివిధ వాహనాల్లో వెంకట్రావుపల్లి, పొత్తూరు మీదుగా గన్నేరువరం సమీప వరకు చేరుకున్నారు. గ్రామ శివారులో చెరువు మత్తడి దుంకుతోంది.ఎగువ ప్రాంతాల నుంచి నీరు భారీగా వస్తోంది. గ్రామాల్లో కి వెళ్లాలంటే రోడ్డుపై నుంచి భారీగా వరద పారుతోంది. మరింత వరద నీరు పొంగిపొర్లుతుండడంతో గ్రామంలోకి వెళ్లడం కష్టంగా మారింది. వరుడు ఊర చెరువు వరకు చేరుకున్నాడు. కానీ.. వరద ఉధృతి తగ్గడం లేదు. నాలుగు గంటల పాటు ఎదురు చూశాడు. కానీ.. వరద శాంతించలేదు. ఇక లాభం లేదని, స్థానికులు వరుడిని ఎత్తుకుని వాగును దాటించారు. నాలుగు గంటల తరువాత.. అంతా కలిసి వధువు ఇంటికి చేరుకున్నారు. నాలుగు గంటల ఆలస్యంతో పెళ్లి వేడుక మొదలైంది. వరుడు తల్లిదండ్రుల ను కూడా మెల్లగా వరద దాటించారు. బంధువులు, గ్రామస్తులు వరద ఉధృతి తగ్గడంతో పెళ్లి వేడుకకు చేరుకున్నారు. పెళ్లి కొడుకు. వధువు మెడలో మూడు ముళ్లు వేయడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# జమ్ముకశ్మీర్‌లో భారీ ఉగ్ర కుట్ర భగ్నం.. ఇద్దరు ఉగ్రవాదులు హతం.. భారత జవాన్ మృతి




న్యూఢిల్లీ : స్వాతంత్ర్య దినోత్సవం వేళ జమ్ముకశ్మీర్‌లో భారీ ఉగ్ర కుట్రను సైన్యం భగ్నం చేసింది. బారాముల్లా జిల్లా యూరీ సెక్టార్‌లో పాకిస్తాన్ ఆర్మీ బోర్డర్ యాక్షన్ టీమ్ కుట్రను ఆర్మీ తిప్పికొట్టింది. భారత్‌లో చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులు కాల్పుల్లో హతమయ్యారు. పాక్ సైన్యం కాల్పుల్లో భారత జవాన్ అమరుడయ్యాడు. వాస్తవాధీన రేఖ %ూాజ% దగ్గర భద్రతా బలగాలు చాలా అప్రమత్తంగా ఉన్నాయి. అధునాతన ఆయుధాలతో సరిహద్దును కంటికి రెప్పలా కాపాడుతున్నాయి. దగ్గర అణువణువు జల్లెడ పడుతున్నయి భద్రతా బలగాలు . బారాముల్లా , రాజోరి జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. రాజోరి జిల్లా సుందర్‌బని ప్రాంతంలో టెర్రరిస్టులు నక్కారన్న సమాచారంతో కూంబింగ్ చేపట్టారు. అధునాతన రోబోలతో ఆ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు అమర్చిన %×జుణ%లను నిర్వీర్యం చేసేందుకు రోబోలను వినియోగిస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు.

**కీలక ప్రాంతాలపై డ్రోన్లతో నిఘా**

యూరీ సెక్టార్‌లో కీలక ప్రాంతాలపై డ్రోన్లతో నిఘా పెట్టారు. పూర్తిగా అధునాతన ఆయుధాలతో ఈ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఉగ్రవాదుల కాల్పులకు ధీటైన సమాధానం ఇవ్వడానికి బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఆర్మీ వినియోగిస్తోంది. ఈ వాహనాలు కవర్ చేయడంతో కమెండోలు ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపుదాడులకు సిద్ధమవుతున్నారు. గత కొంతకాలంగా %ూాజ% లోని అటవీ ప్రాంతాలను తమ స్థావరాలుగా మార్చుకుంటున్నారు ఉగ్రవాదులు. నెలల తరబడి ఆ స్థావరాల్లో తిష్టవేసి జమ్ముకశ్మీర్‌లో దాడులకు పాల్పడి పారిపోతున్నారు. అందుకే వాటిని ధ్వంసం చేసేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు.జమ్ముకశ్మీర్‌లో ప్రతి ఏటా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను అడ్డుకోవడానికి ఉగ్రవాదులు రకరకాల కుట్రలు చేస్తున్నారు. ఈసారి కూడా టెర్రరిస్టులు దాడి చేస్తారన్న సమాచారంతో సరిహద్దుపై గట్టి నిఘా పెట్టారు. అధునాతన డ్రోన్లను కూంబింగ్ కోసం వినియోగిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాలపై సీసీటీవీ కెమెరాలతో కూడా నిఘా పెట్టారు.ఉగ్రవాదుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఆపరేషన్ సింధూర్ తరువాత కూడా పాకిస్తాన్‌కు బుద్ధి రాలేదు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాక్ భూభాగంలో ఉగ్రవాద శిబిరాలను మళ్లీ యాక్టివ్ చేసినట్టు సమాచారం అందింది. దీంతో పాకిస్తాన్‌కు గట్టి గుణపాఠం చెప్పడానికి భారత్ రెడీ అవుతోంది.

# జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ.. సోనియా, రాహుల్‌ని కలిసిన ఆ నేత



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ఉప ఎన్నికలో గెలిచేందుకు వ్యూహాలకు పదును పెడుతోంది హస్తం పార్టీ. ఇప్పటికే ముగ్గురు మంత్రులను ఇంచార్జిలుగా నియమించింది అధిష్టానం. పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్‌ను ను ఇంచార్జిలుగా ప్రకటించారు. కార్పొరేషన్ చైర్మన్లకు కూడా డివిజన్ల వారీగా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు . ఒక ఉప ఎన్నిక గెలుపు కోసం కాంగ్రెస్ ఇంతమందిని మోహరించడంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.జూబ్లీహిల్స్ టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు నేతలు. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ మళ్లీ తనకే టికెట్ ఇవ్వాలని ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారు. మంగళవారం ఢిల్లీ వెళ్లిన అజారుద్దీన్ సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలిశారు. మైనారిటీ కోటాలో టికెట్ కేటాయించాలని వారికి విజ్ఞప్తి చేసినట్టు సమాచారం.గతంలో జూబ్లీహిల్స్ టికెట్ తనకే కేటాయిస్తారంటూ కామెంట్ చేసిన అజారుద్దీన్‌పై రాష్ట్ర నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి ఇష్టం ఉన్నట్టు వారు టికెట్ తమకేనంటూ ప్రకటించుకోవద్దన్నారు సీఎం రేవంత్. అప్పటి నుంచి ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ టికెట్ ఆశిస్తోన్న అంజన్ కుమార్ యాదవ్ సైతం ఢిల్లీకి వెళ్లి రాహుల్ గాంధీని కలిశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో తాను విచారణను ఎదుర్కొన్నానని.. తనకు టికెట్ కేటాయించాలని కోరినట్టు సమాచారం.మైనారిటీ కోటాకు టికెట్ ఇవ్వదలుచుకుంటే తనకే ఇవ్వాలంటున్నారు ఫిరోజ్ ఖాన్. మరోవైపు నవీన్ యాదవ్ సైతం టికెట్ కోసం సీఎం రేవంత్ దగ్గర లాబీయింగ్ చేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో గెలిచినవారికి మంత్రి పదవి కూడా దక్కుతుందన్న ప్రచారం జరుగుతుండటంతో టికెట్ కోసం మరికొంత మంది కూడా ఆశిస్తున్నారు. అయితే అధిష్టానం ఎవరికి చాన్స్ ఇస్తుందన్నది సస్పెన్స్‌గా మారింది.

# కొత్తగా బైకులు, కార్లు కొనేవారికి ప్రభుత్వం షాక్.. లైఫ్ ట్యాక్స్ పెంపు.. ఎంతంటే..?




హైదరాబాద్: తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనేవారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పెద్ద షాక్ ఇచ్చింది. బైకులు, కార్లతో పాటు ఇతర ఖరీదైన వాహనాలపై లైఫ్ ట్యాక్స్‌ను భారీగా పెంచుతూ రవాణాశాఖ జీవోలను విడుదల చేసింది. ఈ పెంపుదల ఖరీదైన వాహనాలపై ఒకటి నుంచి ఆరు శాతం వరకు ఉండనుంది. పాత వాహనాలను ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు మార్చుకునే వారికి కూడా ఇదే విధమైన భారం పడనుంది.

బైకులపై పెంపు

ఇప్పటివరకు ద్విచక్ర వాహనాలకు రెండు శ్లాబులు ఉండగా, కొత్త నిబంధనల ప్రకారం అవి నాలుగు శ్లాబులుగా మారాయి. అయితే వాహనం ఎక్స్-షోరూమ్ ధర రూ. లక్ష లోపు ఉంటే ఎటువంటి అదనపు భారం ఉండదు. పాత నిబంధనల ప్రకారమే లైఫ్ ట్యాక్స్ చెల్లించాలి.రూ. లక్ష దాటితే: ఎక్స్-షోరూమ్ ధర రూ. లక్ష దాటితే, అదనంగా 3 శాతం లైఫ్ ట్యాక్స్ చెల్లించాలి.రూ. రెండు లక్షలు దాటితే: ఎక్స్-షోరూమ్ ధర రూ. 2 లక్షలు దాటితే, అదనంగా 6 శాతం లైఫ్ ట్యాక్స్ పెరుగుతుంది.

ఉదాహరణకు, రూ. 1.10 లక్షల ఎక్స్-షోరూమ్ ధర ఉన్న బైక్‌కు ఇప్పటివరకు రూ. 13,200 లైఫ్ ట్యాక్స్ కట్టాల్సి ఉండగా, ఇప్పుడు అది రూ. 16,500 అవుతుంది. అంటే అదనంగా రూ. 3,300 భారం పడుతుంది.

కార్లు, జీపులపై అదనపు పన్ను

కార్లకు కూడా లైఫ్ ట్యాక్స్ శ్లాబులను నాలుగు నుంచి ఐదుకు పెంచారు. రూ. 10 లక్షల లోపు ఎక్స్-షోరూమ్ ధర ఉన్న కార్లకు ఎలాంటి అదనపు భారం ఉండదు.

రూ. 20 లక్షలు దాటితే: ఒక శాతం అదనపు పన్ను.

రూ. 50 లక్షలు దాటితే: రెండు శాతం అదనపు పన్ను.

సంస్థలు, కంపెనీలకు చెందిన 10 సీట్ల లోపు వాహనాలపై కూడా పన్ను పెరిగింది. గతంలో రూ. 20 లక్షలకు పైగా ధర ఉన్న వాహనాలకు 20శాతం పన్ను ఉండగా, ఇప్పుడు రెండు శ్లాబులుగా మార్చారు:

రూ. 20-50 లక్షలు: 22శాతం పన్ను.

రూ. 50 లక్షలు దాటితే: 25శాతం పన్ను.

ఫ్యాన్సీ నంబర్లు భారమే..

ఫ్యాన్సీ నంబర్లు కోసం వాహనదారులు చెల్లించాల్సిన ఫీజులు కూడా భారీగా పెరిగాయి. గతంలో ఐదు శ్లాబులు ఉండగా, ఇప్పుడు అవి ఏడుకు పెరిగాయి.గరిష్ట ఫీజు: 9999 వంటి అత్యంత డిమాండ్ ఉన్న నంబర్‌కు గతంలో కనీస ధర రూ. 50 వేలు ఉండగా, ఇప్పుడు అది రూ. 1.50 లక్షలకు పెరిగింది.కొత్త శ్లాబులు: కొత్తగా రూ. 1.50 లక్షలు, రూ. 1 లక్ష, రూ. 50 వేలు, రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ. 6 వేలు శ్లాబులు అమల్లోకి వచ్చాయి.ఈ కొత్త నిబంధనల వల్ల ఖరీదైన వాహనాలు కొనుగోలు చేసే వారికి, అలాగే ఫ్యాన్సీ నంబర్లపై ఆసక్తి ఉన్నవారికి ఆర్థిక భారం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతానికి ఇది ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే కాగా దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన తర్వాత రవాణా శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో టెన్షన్ పడుతూ కనిపించిన ప్రయాణికుడు.. చెక్ చేయగా




హైదరాబాద్:, బుధవారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బ్యాంకాక్ నుంచి ఒక ప్రయాణికుడు వచ్చాడు. అయితే ఎందుకో తెలియదు కానీ అతను బాగా టెన్షన్ ఫీల్ అవుతున్నాడు. ట్విస్ట్ ఏంటంటే ఇతగాడి గురించి అధికారులకు ముందుగానే సమాచారం వచ్చింది. దీంతో యాంటీ నార్కోటిక్స్ ఏజెన్సీ రంగంలోకి దిగి అతని లగేజ్ అంతా చెక్ చేసింది. ఈ సమయంలో అతని వద్ద 6.30 గ్రాముల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. బ్యాంకాన్ నుంచి వచ్చిన ఆ ప్రయాణికుడు నగరానికి చెందిన షేక్ అథర్ ఇబ్రహీంగా గుర్తించారు. అతను తన బ్యాగులో హైడ్రోపోనిక్ గంజాయిని దాచినట్లు అధికారులు చెప్పారు.ఆగ్నేయాసియా దేశమైన థాయిలాండ్‌లో హైడ్రోపోనిక్ గంజాయి ఎక్కడ సరఫరా అవుతున్నట్లు సమాచారం. నాణ్యతను బట్టి.. దీని ధర కిలోకు రూ.30 లక్షల నుండి రూ.1 కోటి వరకు ఉంటుంది. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.సాధారణ సాగులో గంజాయి మట్టిలో పెరుగుతుంది కదా..! కానీ హైడ్రోపోనిక్ పద్ధతిలో మొక్కల వేర్లు నేరుగా పోషకాలతో నిండిన నీటిలో ముంచి పెంచుతారు. దీని వల్ల మొక్కలకు అవసరమైన ఆక్సిజన్, నీరు, పోషకాలు దండిగా అందుతాయి. ఈ పద్ధతిలో పెరిగే గంజాయి సాధారణ పద్ధతితో పోలిస్తే వేగంగా పెరిగి.. అధిక శక్తివంతమైన మత్తు ప్రభావాన్ని కలిగిస్తుంది.

# నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు.. అధికారులకు మంత్రి వార్నింగ్..




హైదరాబాద్: తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లోని నీటిపారుదల శాఖ అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ రివ్యూ మీట్‌లో నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్‌తోపాటు.. ఈఎన్‌సీలు, సీఈలు, ఈఈలతోపాటు పలువురు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. నీటి పారుదల శాఖ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు మంత్రి ఉత్తమ్.నాలుగైదు రోజులపాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. నీటి పారుదలశాఖలోని లష్కర్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలన్నారు. ఎవ్వరూ సెలవుల్లో ఉండకూడదని.. కాలువలు, చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని ఆదేశించారు మంత్రి ఉత్తమ్. ఒకవేళ చెరువులు నిండితే వాటి పట్ల అలర్ట్‌గా ఉండాలని.. కాలువలు, చెరువులకు ఎక్కడైనా గండ్లు పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏదైనా ప్రమాదం పొంచి ఉంటే వెంటనే కలెక్టర్లకు.. నీటి పారుదల ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేసమయంలో తెలంగాణలోని ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కృష్ణా, గోదావరినదులు, ఉప నదుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలతో పాటు.. ప్రాజెక్టుల నీటిమట్టాలకు సంబంధించిన వివరాలను మంత్రి ఉత్తమ్ ఆరా తీశారు.

# ఏటీఎం చోరీకి దొంగ విఫలయత్నం.. క్యాష్ బాక్స్ ఎత్తుకెళ్లిన వైనం..




అమరావతి : ఏటీఎం కార్డులతో అమాయకులను మోసం చేసి దోచుకునేవారు కొందరైతే.. ఏకంగా ఏటీఎంనే లూటీచేసేవారు మరికొందరు ఉంటారు. తాజాగా ఓ వ్యక్తి ఏటీఎంలో చోరీకి విఫలయత్నం చేశాడు. ఏటీఎంను ధ్వంసం చేసి అందులోని నగదును ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ సమాచారం తెలుసుకున్న ఓ పోలీస్ అధికారి వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆ దొంగను పట్టుకునేందుకు ప్రయత్నించగా అతడు తీవ్రంగా ప్రతిఘటించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో ఈ సంఘటన జరిగింది.మంగళవారం అర్ధరాత్రి బళ్లారిలోని కలమ్మ సర్కిల్ సమీపంలోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంను ఒక వ్యక్తి పగులగొట్టాడు. అందులో ఉన్న క్యాష్ బాక్స్ చోరీ చేసేందుకు ప్రయత్నించాడు. ఈ విషయం ఎలాగో పోలీసులకు తెలిసింది. దీంతో రాత్రి వేళ పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ఏఎస్ఐ మల్లికార్జున వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఏటీఎం చోరీకి పాల్పడిన దొంగను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే పోలీస్ అధికారిపై ఆ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఇద్దరిమధ్య కాసేపు పెనుగులాట జరిగింది. ఇంతలో అక్కడికి చేరుకున్న ఇతర పోలీస్ సిబ్బందిని ఆయన అలెర్ట్ చేశారు. చివరకు ఆ దొంగను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌ను తరలించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం లో నివసించే వెంకటేష్‌గా నిందితుడ్ని గుర్తించారు. ఇదంతా ఏటీఎం వద్ద ఉన్న సీసీటీవీలో రికార్డయింది. ఇప్పుడు ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# A long road to inclusive and just social order in Uttar Pradesh

Uttar Pradesh, my birthplace and the cultural soul of India, is a land of immense strength, rich history, and silent resilience. Its rivers and fields, its music and mysticism, all whisper stories of both beauty and betrayal. But beneath the vibrant hues of this state lies a truth we must confront-decades of systemic exclusion and quiet suffering endured by those who form the very backbone of our society: the backward classes (Pichhde), Dalits, and minorities (Alpasankhyak).This vast majority, collectively referred to as PDA, has long remained marginal in decision-making, their contributions to society acknowledged only in passing. Of the 21 Chief Ministers in the history of Uttar Pradesh, only six have emerged from these communities. Reports indicate situations affecting Dalits and Backward Classes in Uttar Pradesh often do not receive any attention in mainstream media, particularly in cases where justice is delayed or not forthcoming. For economically weaker sections of these communities, the process of lodging complaints can be especially difficult. In certain instances, even serious offences such as physical assault or sexual violence become entangled in legal complexities, including the filing of counter-complaints, which can delay or dilute the pursuit of justice. Ultimately, observations from various cases suggest that caste-based disparities, deeply embedded in our social structures over time, continue to influence outcomes.I cannot help but feel deep concern even for the humans affected by some recent events in Uttar Pradesh. In cities like Prayagraj and Saharanpur, homes belonging to members of the Muslim community were demolished following protests over remarks made by a political leader.Legal experts have questioned the fairness and legality of such demolitions, pointing out that many were carried out without proper notice or due process. For those affected, the sudden loss was not just of property, but of security, dignity, and hope. I am not here to enter into a political debate over the rights and wrongs but as a fellow human being — and as a woman who understands the fragility of a child's sense of safety — I cannot ignore the trauma this can cause. And yet, there is hope. Akhilesh Yadav's PDA Vision — first introduced in 2023 — is not just a political slogan. It is a heartfelt framework for inclusion, empowerment, and equity. It builds on the ideals of Mahatma Phule, Babasaheb Ambedkar, and Ram Manohar Lohia, visionaries who imagined an India where no one was left behind. The PDA framework aims to correct historical wrongs through just and representative governance. Under the current regime, the underrepresentation of PDA communities has only worsened. Despite constituting over 70 per cent of the population, their presence in key administrative roles remains woefully low. OBCs, who make up about half the population, hold less than 19 per cent of District Magistrate posts. Dalits fare even worse, occupying only 5.3 per cent of these roles. The numbers speak volumes-and reflect a structural denial of opportunity and power.Reservation, when discussed today, is too often dismissed as a handout. But for these communities, it has simply been a doorway — to education, to government service, to dignity. Without it, many would still be locked out of the halls of power, regardless of merit or determination. As someone who came from privilege, this truth was not always visible to me. But stepping into the shoes of the marginalized, even momentarily, reveals the layers of prejudice that still persist. Stories passed down through generations — like that of Shabari's devotion to Shri Ram, or the friendship between Ram and Nishad Raj — show us a time when social justice was not only imagined but lived. Yet over centuries, we lost that essence. The fall in social empathy has left Eklavyas without teachers and Karna — like talents still questioned about their birth, not their brilliance.Some accuse the PDA framework of promoting caste-based politics. But let us ask — what politics has ever existed in India without caste and community calculations? Even those who accuse us of identity politics distribute tickets, form alliances, and make appointments based on caste arithmetic. The difference is that PDA does not tokenise identity — it empowers it. We do not seek to divide; we seek to include. Critics have falsely labelled our vision as one of appeasement, especially towards Muslims. Yet our record tells a different story. We stand firmly by the Constitution — against bulldozers driven by prejudice, against the naming-and-shaming of shopkeepers by faith, against midnight cremations that robbed a daughter of dignity in Hathras.The PDA vision is not just about correcting caste or community imbalance. It is also about acknowledging economic fragility — among Dalits, among backward classes, and yes, among economically weaker members of the so-called upper castes. True justice listens to all who are voiceless. It is essential to conduct a caste census to understand the demographic realities of our nation. Representation must be data-driven, not anecdotal. But beyond numbers, what we need is will — the will to bridge the invisible walls that keep communities apart. Education must be accessible and excellent. Recruitment must be fair. Governance must reflect the people it serves. And for that, political will is essential. Sadly, that will is missing in the current administration, which continues to fall short on reservation norms, judicial fairness, and inclusive development. Akhilesh Yadav's PDA vision is that political will. It offers a modern roadmap — where merit is not measured only by privilege, where justice is not selective, and where a young girl from a distant village can see her reflection in leadership.We need an Uttar Pradesh where everyone walks together. We must reject the rhetoric of fear "Batenge toh katenge" (If we divide, we suffer) and embrace the call of unity "Judenge to badhenge" (When we unite, we rise). For the future of our children, for the dignity of the forgotten, and for the soul of Uttar Pradesh — it is time to rise together.

# Remembering the horrors of Partition

Partition Horrors Remembrance Day confronts not just the British and Muslim League's roles, but Congress's own political choices that hastened 1947's tragedy, uprooting millions and leaving a legacy of traumaOn 14 August, India observes Partition Horrors Remembrance Day. It's a day to confront one of the darkest chapters in our history. The Partition was not merely a boundary drawn on a map; it was the brutal tearing apart of a civilisation, triggering the largest forced migration humanity has ever seen. It came with mass slaughter, abductions, rapes, and the annihilation of communities that had lived together for centuries. British cynicism and the Muslim League's separatism played their part, but it was also the Congress leadership's own political greed and short-term calculations that created the fertile ground for this catastrophe. The Congress leadership's lust for power was the thread that ran through its fateful choices. From the 1920s onwards, the party's strategy repeatedly placed its own political advantage above national cohesion. One of the earliest and most damaging examples was the embrace of the Khilafat movement in 1919–1924. At a time when India's struggle for self-rule could have been framed in inclusive, non-sectarian terms, Congress chose to align itself with a pan-Islamic cause linked to the Ottoman Caliphate, which was nothing but a foreign religious institution.Mahatma Gandhi and other Congress leaders saw Khilafat as a way to bring Muslim masses into the nationalist fold. In reality, it injected religion deep into Indian politics, legitimised communal mobilisation, and deepened the divide between Hindus and Muslims. The unintended but predictable consequence of this appeasement was the strengthening of communal identity as a political tool. In the decades that followed, this dynamic helped the Muslim League grow from a marginal elite club into a mass party claiming to speak for all Muslims. Instead of resisting this communal consolidation, Congress's own political decisions, from seat-sharing arrangements to public postures, allowed the League to flourish. By the time of the 1940 Lahore Resolution, the League had the organisational confidence and political legitimacy to openly demand Pakistan.When the Cabinet Mission Plan of 1946 offered a framework for a united India through a federal arrangement, Congress initially agreed. But within weeks, Jawaharlal Nehru publicly dismissed key provisions, signalling that Congress would not be bound by them. This gave Muhammad Ali Jinnah the pretext to walk away from the idea of unity entirely. Nehru and other Congress leaders feared that a loose federation would dilute central power and require continuous compromise with provincial leaders, especially in Muslim-majority provinces. Their priority was clear: Secure a strong central government under Congress control, even if it meant letting the League take its demand for Pakistan and leave.That choice was fatal. Partition was accepted not as a last-ditch necessity, but as an acceptable cost for the swift transfer of power to a Congress-dominated centre. In their impatience to govern, they gambled with the lives of millions. The human cost of that gamble defies comprehension. In Punjab and Bengal, the hastily drawn Radcliffe Line cut through villages, fields, and marketplaces. Neighbours who had lived together for generations were suddenly on opposite sides of an international border. Violence exploded almost immediately. Trains arrived in stations filled not with passengers, but with corpses. Entire villages were burned. Columns of refugees stretched for miles, vulnerable to armed mobs. Women were abducted on a mass scale, raped, forcibly converted, and in many



cases killed by their own families to "preserve honour" before they could be taken.Historians estimate that between 200,000 and two million people were killed in the span of months. Over 15 million were uprooted, compelling Hindus and Sikhs to flee Pakistan in chaotic, desperate journeys. Families were scattered forever. For countless survivors, the physical wounds healed, but the psychological trauma never left. The violence was not a spontaneous accident; it was the foreseeable outcome of dividing a subcontinent in haste, without the security, planning, or time required to protect its people.Yet for decades after independence, Congress cloaked its role in Partition behind a narrative of helpless inevitability. It became politically convenient to blame only the British or the Muslim League. Rarely acknowledged was Congress's own record: legitimising communal politics through Khilafat, enabling the Muslim League's rise, and ultimately agreeing to the very division it claimed to oppose, all to secure its own unchallenged hold on power in what remained of India.This is why Partition Horrors Remembrance Day, observed every August 14, is more than a symbolic gesture. It is a necessary act of national truth-telling. It forces us to remember not just the suffering of the victims, but the political failures and compromises that made that suffering possible. It breaks the comfortable amnesia that allows parties to romanticise their past while glossing over their betrayals.Remembering Partition matters for three reasons. First, it honours the dead and the displaced — millions whose lives were destroyed in the maelstrom of 1947. Their stories deserve to be told, not buried under the sanitised prose of official histories. Second, it teaches the cost of legitimising communal politics. The road from Khilafat to Pakistan is a cautionary tale about what happens when leaders use religious identity as a bargaining chip for short-term political gain. Third, it is a warning against political impatience and the lust for absolute control. When leaders choose the fastest path to power over the hardest path to unity, it is the ordinary citizen who pays in blood.It's important that Partition Horrors Remembrance Day should not be reduced to speeches, articles, and ceremonies. It should be marked by survivor testimonies, archival exhibitions, and public discussions that name all the forces responsible for the tragedy. It should challenge the myth that Partition was inevitable, and confront the reality that it was, in part, the outcome of deliberate political choices. Indepe ndence and Partition came together in August 1947. For some, it was a dawn of freedom; for others, it was the start of exile, loss, and mourning. To separate the two in our national memory is to lie to ourselves.And to forget the role that Congress's lust for power and communal compromises played in bringing about Partition is to risk repeating history in new forms.The people of 1947 deserved leaders who would put unity above personal ambition, nation above party. What they got was a deal that tore their world apart. On every August 14, as we remember the trains of the dead, the burning villages, and the endless columns of refugees, we must also remember the decisions in Delhi drawing rooms that made it possible. Only then can "Never Again" mean something more than words.

# Trump Warns of Severe Consequences If Putin Does Not Agree To Stop War After Summit



President Donald Trump warned Wednesday that there will be "very severe consequences" if Russian President Vladimir Putin does not agree to stop the war against Ukraine after the two leaders meet for a summit later this week in Alaska.Trump made the comment in response to a question from a reporter after announcing this year's Kennedy Centre Honours recipients in Washington. He did not say what the consequences might be.Trump Warns of Severe Consequences If Putin Does Not Agree To Stop War After SummitThe remark came soon after Trump consulted with European leaders, who said the president assured them he would make a priority of trying to achieve a ceasefire in Ukraine when he meets with Putin on Friday in Anchorage. Ukrainian President Volodymyr Zelenskyy joined several of Kyiv's main allies in the virtual meeting with the US leader, and Zelenskyy told the group that Putin "is bluffing" ahead of the planned summit about Russia's ability to occupy all of Ukraine and shake off sanctions.He stressed that a ceasefire must come at the beginning of negotiations. He told reporters that Trump "also wants to make this one of his priorities" in the meeting with Putin. Trump "was very clear" that the US wants to achieve a ceasefire at the summit, French President Emmanuel Macron said at a separate appearance in France. Following Friday's summit, Macron added, Trump will "seek a future trilateral meeting" — one involving Trump, Putin and Zelenskyy.He said he hoped that it could be held in Europe "in a neutral country that is acceptable to all parties." Merz, who described Wednesday's conversation as "constructive and good," said the Europeans made clear that "Ukraine must sit at the table as soon as there are follow-up meetings." European allies have pushed for Ukraine's involvement in any peace talks, fearful that discussions that exclude Kyiv could otherwise favour Moscow.The Ukrainian president, who travelled to Berlin to join the meeting alongside Merz, has repeatedly cast doubt on whether Putin would negotiate in good faith. He said Wednesday that he hoped an immediate ceasefire will be "the central topic" in Alaska, but also argued that Putin "definitely does not want peace." Zelenskyy said Putin "is trying to apply pressure ... on all sectors of the Ukrainian front" in an attempt to show that Russia is "capable of occupying all of Ukraine."Putin is also bluffing that sanctions "do not matter to him and are ineffective," he added. "In reality, sanctions are very helpful and are hitting Russia's war economy hard." The stakes for Europe Trump has said he wants to see whether Putin is serious about ending the war, now in its fourth year, describing Friday's summit as "a feel-out meeting" where he can assess the Russian leader's intentions.Yet Trump has disappointed allies in Europe by saying Ukraine will have to give up some Russian-held territory. He has also said Russia must accept land swaps, although it was unclear what Putin might be expected to surrender. Trump on Monday ducked repeated chances to say that he would push for Zelenskyy to take part in his discussions with Putin, and was dismissive of Zelenskyy and his need to be part of an effort to seek peace.Trump said that following Friday's summit, a meeting between the Russian and Ukrainian leaders could be arranged, or that it could also be a meeting with "Putin and Zelenskyy and me."The Europeans and Ukraine are wary that Putin, who has waged the biggest land war in Europe since 1945 and used Russia's energy might to try to intimidate the European Union, might secure favourable concessions and set the outlines of a peace deal without them. The overarching fear of many European countries is that Putin will set his sights on one of them next if he wins in Ukraine.Merz said that "if there is no movement on the Russian side in Alaska, then the United States and the Europeans should and must increase the pressure" on Moscow. Land concessions a non-starter for Kyiv Zelenskyy said Tuesday that Putin wants Ukraine to withdraw from the remaining 30 per cent of the Donetsk region that it still controls as part of a ceasefire deal, a proposal the leader categorically rejected.Zelenskyy reiterated that Ukraine would not give up any territory it controls, saying that would be unconstitutional and would serve only as a springboard for a future Russian invasion. He said diplomatic discussions led by the US focusing on ending the war have not addressed key Ukrainian demands, including security guarantees to prevent future Russian aggression and including Europe in negotiations.Three weeks after Trump returned to office, his administration took the leverage of Ukraine's NATO membership off the table — something Putin has demanded — and signaled that the EU and Ukraine must handle security in Europe now while America focuses its attention elsewhere. Senior EU officials believe Trump may be satisfied with simply securing a ceasefire in Ukraine and that he is probably more interested in broader US interests and great power politics, aiming to ramp up business with Russia and rehabilitate Putin.Russian advances in Donbas Russian forces on the ground in Ukraine have been closing in on a key territorial grab around the city of Pokrovsk, in the eastern Donbas region that comprises Ukraine's eastern industrial heartland, which Putin has long coveted. Military analysts using open-source information to monitor the battles have said Ukraine's ability to fend off those advances could be critical: Losing Pokrovsk

# Lucknow School Holiday On August 14: Will Schools and Colleges Remain Open On Thursday?

All schools, both government and private, in Lucknow will be closed on Thursday, August 14. The local administration has taken the decision in view of bad weather."In view of bad weather and rain conditions in parts of the state, all government and non-government schools from classes 1 to 12 will remain closed in Lucknow today," ANI quoted Lucknow DM Visakh G Iyer in a tweet.The India Meteorological Department (IMD) has predicted moderate to intense rainfall for several regions early Thursday. These areas include Haryana, Chandigarh, Delhi, Punjab, Himachal Pradesh, Uttarakhand, north Madhya Pradesh, and west Uttar Pradesh. Light to moderate rain is expected in most places with heavier showers at isolated spots over Delhi and the NCR.A red alert has been issued for certain parts of Telangana such as Vikarabad and Sangareddy due to anticipated extremely heavy rain. Meanwhile, an orange alert is in effect for regions like Himachal Pradesh, Uttar Pradesh, Jammu and Kashmir, Maharashtra, Andhra Pradesh, Arunachal Pradesh, and Assam.The IMD highlighted that monsoon activity in Uttar Pradesh is expected to intensify over the next two days. This is attributed to a low-pressure area forming over the Bay of Bengal. "The system has caused the eastern end of the monsoon trough to shift southwards," stated the IMD. This shift is likely to bring widespread light to moderate rain across most parts of the state with some areas experiencing heavy downpours.The decision to close schools was taken after considering student safety amid waterlogging and disrupted transport services in Lucknow. As weather conditions continue to evolve across various regions in India, authorities are taking necessary precautions. The focus remains on ensuring public safety while managing disruptions caused by adverse weather patterns.ccording to a report in News18, the educational institutions will remain closed today in many parts of Uttar Pradesh over Chelum which a Muslim (specifically Shia) religious observance that marks the 40th day after the martyrdom of Imam Hussain, the grandson of Prophet Muhammad.

# Cong Accuses Modi Govt of Being Biased In Allocating Semi-Conductor Projects



The Congress party has criticised the Modi administration for allegedly favouring states governed by the ruling party when allocating semiconductor manufacturing projects. Congress general secretary Jairam Ramesh highlighted that four such projects have been approved in India. He claimed that a private company, after thorough research, applied for a project in Telangana but was asked to relocate to Andhra Pradesh.Ramesh further alleged that similar relocations were previously enforced. Two semiconductor projects initially planned for Telangana were moved to Gujarat, and another intended for Tamil Nadu was also shifted to Gujarat. "Need anything more be said? The PM speaks of competition among states that will make India strong. But if the umpire is so blatantly biased, the competition becomes a farce," Ramesh commented. Recently, the Union Cabinet sanctioned four semiconductor plants, including one supported by US tech giants Intel and Lockheed Martin. These projects involve a combined investment of Rs 4,594 crore and are set to be established in Odisha, Andhra Pradesh, and Punjab. This decision follows Ramesh's remarks about bias in project allocation.Union Minister Ashwini Vaishnaw elaborated on these new semiconductor initiatives approved by the Cabinet. He mentioned two significant projects will be located in Odisha, with one each in Punjab and Andhra Pradesh. Vaishnaw stated that chief ministers from Odisha and Andhra Pradesh contacted him post-approval to express their eagerness to commence construction promptly.The minister assured that all these semiconductor plants are expected to become operational within two to three years. This timeline reflects the government's commitment to advancing India's semiconductor industry swiftly. The strategic placement of these plants aims to bolster regional development while enhancing India's technological capabilities.The Congress party's allegations highlight concerns about equitable distribution of national resources across states. As India seeks to strengthen its semiconductor sector, ensuring fair opportunities for all regions remains crucial for balanced growth and development nationwide.


# Supreme Court Cancels Darshan's Bail In Renukaswamy Murder Case



The Supreme Court on Thursday cancelled the bail granted to seven individuals, including popular Kannada actor Darshan (accused A2) and Pavithra Gowda (accused A1), in the Renukaswamy murder case.A bench of Justices R. Mahadevan and JB Pardiwala quashed the interim bail granted to Darshan by the Karnataka HC, stating that it granted the same without adequate consideration of the witness intimidation and other illegalities.The case reached the apex court after the Karnataka state government challenged a Karnataka High Court order that had previously granted the accused conditional bail. The government lawyers presented arguments urging the court to revoke the bail, citing the brutal nature of the crime. After hearing arguments from both the prosecution and the defense, the Supreme Court had reserved its judgment."Justice Mahadevan has pronounced a very erudite judgment. It is ineffable. It conveys a message that however big the accused may be, he or she is not above the law. It contains a strong message that the justice delivery system at any level should ensure at any cost that rule of law is maintained. No man is above law or below it. Nor do we ask anyone's permission when we obey it. the need of the hour is to maintain rule of law at all times," Bar and Bench quoted Justice Pardiwala as saying."The day we come to know that the accused persons are being provided 5-star treatment, the first step would be to place the superintendent into suspension along with all other officials,"* the Court cautioned.It may be recalled that a leaked photo had shown Darshan smoking a cigarette with undertrial prisoners at Bengaluru prison. This had created a major controversy and forced the government to shift him to Bellary jail.During the July 24 hearing, the Bench had questioned the State regarding corroborative evidence supporting the statements of two eyewitnesses implicating Darshan in the crime. The Court also expressed serious concerns over the High Court's exercise of discretion in granting bail to the accused.On July 17, the Supreme Court had orally observed that it was "not at all convinced" with the manner in which the Karnataka High Court granted bail to Darshan. The Bench had further directed Darshan's counsel to provide compelling reasons as to why the apex court should not interfere with the High Court's order.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM







# ఆ ఆసీస్ హిట్టర్‌ను తీసుకోమని చెబితే పట్టించుకోలేదు: అశ్విన్



ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆస్ట్రేలియా పవర్ హిట్టర్ టీమ్ డేవిడ్‌ను తీసుకోవాలని ఫ్రాంచైజీలకు సూచించానని, కానీ తన మాటను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. టీమ్ డేవిడ్ ఫామ్‌లో లేడని, అతని ఆట దిగజారుతుందని ఫ్రాంచైజీలు అతన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించలేదన్నాడు. ఆర్‌సీబీ మాత్రం రూ. 3 కోట్లకే ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను సొంతం చేసుకుందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మెగా వేలం గురించి మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'ఐపీఎల్ మెగా వేలానికి ముందే ఫ్రాంచైజీలకు నేను కొన్ని విషయాలపై సూచనలు చేశా. ముఖ్యంగా టీమ్ డేవిడ్‌ను తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని ఫ్రాంచైజీలకు చెప్పా. కానీ ఫ్రాంచైజీలు మాత్రం టీమ్ డేవిడ్ ఫామ్‌లో లేడని పట్టించుకోలేదు. టీ20ల్లో ఎత్తైన బ్యాటర్లదే హవా. వైడ్ లైన్‌లో ఎటువంటి మార్పులు తీసుకురాకపోతే వారే రాజ్యమేలుతారు. ఆర్‌సీబీ టీమ్ డేవిడ్‌ను తక్కువ ధరకే దక్కించుకొని ప్రయోజనం పొందింది. ఇప్పుడు ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డర్‌లో టీమ్ డేవిడ్‌ను ముందుకు పంపిస్తోంది. ఇది వచ్చే సీజన్‌లో ఆర్‌సీబీకి కలిసి రానుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున టీమ్ డేవిడ్ చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. తనకే సాధ్యమైన పవర్ హిట్టింగ్ మ్యాచ్ ఫలితాలనే తారుమారు చేశాడు. ఈ సీజన్‌లో 101 బంతులు మాత్రమే ఆడిన టీమ్ డేవిడ్ 187 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అదే జోరును కొనసాగిస్తున్నాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఇప్పటికే రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. గత ఐదు మ్యాచ్‌ల్లో 265 పరుగులు చేశాడు.

# కారు కొన్నాడు..అడ్డంగా బుక్కయ్యాడు ..చిక్కుల్లో టీమిండియా స్టార్



టీమిండియా యువ సంచలనం ఆకాష్ దీప్ ఇటీవల ఒక ఊహించని వివాదంలో చిక్కుకున్నాడు. దీనికి కారణం అతను కొనుగోలు చేసిన లగ్జరీ కారు. ఆగస్టు 7న కొనుగోలు చేసిన తన కొత్త టయోటా ఫార్చ్యూనర్కు రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్ లేకపోవడంతో రవాణా శాఖ అధికారులు అతనికి నోటీసు జారీ చేశారు.నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై వాహనాన్ని నడపకూడదు. ఆకాష్ దీప్ కారు రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు దానిని రోడ్డుపైకి తీసుకురావద్దని అధికారులు హెచ్చరించారు. ఈ నిబంధనను అతిక్రమిస్తే కారును సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా కారును డెలివరీ చేసినందుకు, కారును అమ్మిన షోరూమ్‌కు కూడా భారీ జరిమానా విధించి, డీలర్‌షిప్‌ను ఒక నెల పాటు సస్పెండ్ చేశారు.మైదానంలో మాత్రం ఆకాష్ దీప్ తన అద్భుతమైన ప్రదర్శనతో అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో 10 వికెట్లు పడగొట్టి తన సత్తా చాటాడు. ఐదో టెస్ట్‌లో కీలకమైన 66 పరుగులు చేసి, టీమిండియా విజయంలో ముఖ్య పాత్ర పోషించాడు. ఇప్పటివరకు అతను ఆడిన 10 టెస్టుల్లో 28 వికెట్లు తీశాడు. దేశీయ క్రికెట్‌లో కూడా అతనికి అద్భుతమైన రికార్డు ఉంది. 41 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 141 వికెట్లు, 28 లిస్ట్-ఏ మ్యాచ్‌లలో 42 వికెట్లు సాధించాడు. ఐపీఎల్‌లో కూడా తన ప్రతిభను ప్రదర్శించాడు.

# చీర కట్టులో డ్రాగన్ బ్యూటీ మెరుపులు



అస్సాంకు చెందిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన కయాదు ప్రస్తుతం ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. అందుకు కారణం కయాదు అందం అనడంలో సందేహం లేదు. అంతే కాకుండా తనకు నటనకు ఆస్కారం ఉన్న పాత్రను ఇస్తే కచ్చితంగా న్యాయం చేస్తుందని పలు సార్లు నిరూపించుకుంది. లక్ కలిసి రాకపోవడం వల్ల ఇండస్ట్రీలో అడుగు పెట్టిన చాలా కాలం పాటు ఎక్కువ ఆఫర్లు దక్కించుకోలేక పోయింది. 2021లో కన్నడ మూవీ ముగిల్పేట సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కయాదు లోహర్ కి ఈ ఏడాది వచ్చిన డ్రాగన్ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తమిళ్ మూవీ అయినప్పటికీ అది తెలుగులోనూ కయాదుకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ సినిమా వల్ల ప్రస్తుతం ఆమె చేతిలో పది సినిమాలు ఉన్నాయి.తెలుగులో 2022లోనే అల్లూరి అనే సినిమాను చేసిన కయాదు లోహర్ ఆ సమయంలో పెద్దగా నోటెడ్ కాలేదు. కానీ ఎప్పుడైతే ఈ అమ్మడు డ్రాగన్ సినిమాతో వచ్చిందో అప్పటి నుంచి తెలుగు హీరోలు సైతం ఈమె వైపు చూస్తున్నారు. ముఖ్యంగా తెలుగు టైర్ 2 హీరోలు ఈమెతో రొమాన్స్‌కి ఆసక్తి చూపిస్తున్నారు. అందమైన రూపం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. సినిమాలో ఎలాంటి పాత్ర అయినా ఈమె చేస్తే బాగుంటుంది అనే విధంగా ఈమె హావ భావాలు ఉంటాయి, నటన కూడా ప్రతి సినిమాలోనూ మెరుగు పరుచుకుంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంటూ వెళ్తుంది. అందుకే కయాదు లోహర్ కి సోషల్ మీడియాలో ఫాలోయింగ్ విపరీతంగా పెరుగుతుంది. దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్న కయాదు తాజాగా చీర కట్టు ఫోటోలు షేర్ చేసి కన్నుల విందు చేసింది.సాధారణంగానే హీరోయిన్స్ చీర కట్టులో కనిపిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుల గుండె జారి గల్లంతు అవుతుంది. అలాంటిది కయాదు చీర కట్టు ఫోటోలు షేర్ చేయడం ద్వారా మతి పోయినంత పని అయింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో చీర కడితే ఏ స్థాయిలో అందంగా ఉంటారో కయాదును చూస్తే అర్థం అవుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కయాదు లోహర్ యొక్క అందం ముందు ఎంతటి వారు అయినా దిగదుడుపే అంటూ ఈ బ్లూ చీర కట్టులో ఆమెను చూస్తూ ఉంటే అనిపిస్తుందని ఫాలోవర్స్, అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. చీర కట్టులో సింపుల్ మేకోవర్‌తో, డీసెంట్ హెయిర్ స్టైల్‌తో సిగ్గు పడుతున్నట్లుగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా కయాదు చూపు తిప్పనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఉన్న కయాదు ఇండస్ట్రీలో ఇన్నాళ్లు గుర్తింపు దక్కించుకోలేక పోవడం విడ్డూరంగా ఉందనే కామెంట్స్ వస్తున్నాయి.కయాదు లోహర్ ఆకట్టుకునే విధంగా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆమె అందం ముందు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. అందుకే కయాదు లోహర్ యొక్క ఫోటోలు ఎప్పుడు షేర్ చేసినా వైరల్ అవుతాయి. ఇప్పటి వరకు స్కిన్ షో చేయకుండానే తన అందంతో మెప్పిస్తూ వస్తున్న కయాదు ముందు ముందు స్కిన్ షో కి రెడీ అయితే ఇతర హీరోయిన్స్ కనిపించకుండా పోతారేమో అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కయాదు యొక్క అందాల ఆరబోత ఫోటోలు గతంలోనూ పలు సార్లు వైరల్ అయ్యాయి. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా కనిపించడం మాత్రమే కాకుండా తన చూపులతో గుండెల్లో గుచ్చుతోంది. కయాదు త్వరలోనే రెండు మూడు తెలుగు సినిమాలకు సైన్ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది.

# సంయుక్త టాలీవుడ్ షిఫ్ట్..?



మలయాళ భామ సంయుక్త టాలీవుడ్ కి షిఫ్ట్ అయినట్టు ఉంది. మలయాళ సినిమాలతో పాపులర్ అయిన ఈ అమ్మడు సౌత్ సినిమాల్లో రాణిస్తూ వచ్చింది. ఐతే తెలుగులో మాత్రం భీమ్లా నాయక్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో రానా వైఫ్ రోల్ చేసి మెప్పించింది సంయుక్త. అక్కడ నుంచి అమ్మడికి మంచి ఛాన్స్ లు వస్తున్నాయి. కెరీర్ లో హిట్లు ఫ్లాపులు ఇలా అన్నీ ఎక్స్ పీరియన్స్ చేస్తుంది సంయుక్త.ఐతే ప్రస్తుతం అమ్మడు మలయాళంలో కన్నా తెలుగులోనే బిజీ హీరోయిన్ అయ్యింది. ప్రెజెంట్ అమ్మడు తెలుగులో 3 సినిమాల్లో నటిస్తుంది. అందులో ఒకటి బాలకృష్ణతో చేస్తున్న అఖండ 2, ఆ తర్వాత శర్వానంద్ తో నారి నారి నడుమ మురారి చేస్తుంది. ఈ రెండిటితో పాటు నిఖిల్ తో స్వయంభు సినిమా లైన్ లో ఉంది. స్వయంభు సినిమాలో సంయుక్త కూడా హార్స్ రైడింగ్ నేర్చుకుని మరీ సినిమాలో నటిస్తుంది.ఈ 3 సినిమాల్లో ఏ ఒక్కటి క్లిక్ అయినా కూడా సంయుక్త మళ్లీ తెలుగులో బిజీగా మారే ఛాన్స్ ఉంది. సినిమాలే కాదు ఈమధ్య తెలుగు ఈవెంట్స్ లో కూడా సంయుక్త తరచు కనిపిస్తుంది. ఆమెను పిలవాలే కానీ కంపల్సరీగా ఎలాంట్ ఈవెంట్ కైనా వస్తుంది. అంతేకాదు ఐపీఎల్ లో మన సన్ రైజర్స్ తరపున ఆమె మ్యాచ్ లను కూడా వీక్షించింది. సో తెలుగు సినిమాలపై మాత్రమే కాదు తెలుగు ఆడియన్స్ మీద సంయుక్త ప్రేమ ప్రేక్షకులను మెప్పిస్తుంది.అఖండ 2 సెప్టెంబర్ 25న రిలీజ్ అంటున్నారు. ఆ తర్వాత నిఖిల్, శర్వానంద్ సినిమాలు రిలీజ్ ఎప్పుడన్నది క్లారిటీ లేదు. సంయుక్తకి హిట్లు పడితే మాత్రం టాలీవుడ్ లోనే తిష్ట వేసుకుని కూర్చునేలా ఉంది. తెలుగు ఆడియన్స్ అంతగా నచ్చారు కాబట్టే ఆమె ఇక్కడే సెటిల్ అయిపోవాలని చూస్తుంది సంయుక్త. టాలెంటెడ్ హీరోయిన్ అయిన సంయుక్త వచ్చిన ప్రతి అవకాశాన్ని వదలట్లేదు. బాలయ్య లాంటి సీనియర్ హీరోతో నటిస్తే కెరీర్ రిస్క్ లో పడుతుంది అన్న ఆలోచన కూడా అమ్మడికి లేదు.ఇక నిఖిల్ స్వయంభు భారీ రేంజ్ లో తెరకెక్కుతుంది. ఇక శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమాపై కూడా టీజర్ తోనే అంచనాలు పెంచారు. మరి ఈ సినిమాలతో సంయుక్త ఏ రేంజ్ సక్సెస్ అందుకుంటుందో చూడాలి. ఈమధ్యనే చిరంజీవి అతిథిగా వచ్చి చేసిన మెగా బ్లడ్ డొనేషన్ ఈవెంట్ లో కూడా సంయుక్త పాల్గొన్నది. తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గర కావాలని అమ్మడు ఆలోచిస్తుంది.

# సౌత్ క్యారెక్టర్లే గొప్ప.. నార్త్ లో అన్నీ మర్చిపోయేవే: పూజ

పొడుగు కాళ్ళ సుందరి పూజా హెగ్డే పాన్ ఇండియా హీరోయిన్ అని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో నటిస్తోంది అమ్మడు. ఇప్పుడు వివిధ బాలీవుడ్, కోలీవుడ్ చిత్రాల్లో నటిస్తున్నా.. టాలీవుడ్ ద్వారా మంచి క్రేజ్ సంపాదించుకుంది. స్టార్ హీరోల సరసన నటించిన ఆమెకు సూపర్ హిట్స్ సొంతమయ్యాయి.ఆ తర్వాత టాలీవుడ్ లో మార్కెట్ డౌన్ అయింది. ఇప్పుడు మళ్లీ అవకాశాలు వస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో బాలీవుడ్, కోలీవుడ్ లో యాక్ట్ చేస్తోంది పూజా హెగ్డే. తమిళంలో కొంచెం బిజీగా ఉన్న బ్యూటీ.. హిందీలో మాత్రం యమా బిజీగా ఉందని చెప్పాలి. ఇప్పుడు కూలీలో మోనిక సాంగ్ తో సందడి చేయనుంది.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. బాలీవుడ్ తనకు సరైన పాత్రలు ఇవ్వలేదని వ్యాఖ్యానించిన పూజ.. అక్కడి వాళ్లు తనను ఎప్పుడూ గ్లామర్ హీరోయిన్ లాగే చూశారని తెలిపింది అమ్మడు. చెప్పాలంటే.. పెద్దగా గుర్తింపు లేని పాత్రలు ఇచ్చారని పూజా చెప్పడం గమనార్హం.తాను చేసిన ఆ రోల్స్ అన్నీ మర్చిపోయేవే అని తెలిపింది. కానీ సౌత్ సినిమాల్లో మాత్రం తనకు మంచి మంచి క్యారెక్టర్లు దక్కాయని చెప్పిన పూజ.. రీసెంట్ గా ఆమె నటించిన రెట్రో మూవీ కోసం ప్రస్తావించింది. స్టార్ హీరో సూర్య లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమాలో రుక్మిణీ రోల్ లో సందడి చేసి తన నటనతో మెప్పించింది పూజా హెగ్డే.మూవీలో తన రోల్ ను డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు అద్భుతంగా డిజైన్ చేశారంటూ కొనియాడింది. తాను ఎలాంటి రోల్ అయినా ఎలా పెర్ఫామ్ చేయగలనో ఆ సినిమా చూపించిందని చెప్పిన ఆమె.. ఇలాంటి పాత్రలు మరిన్ని చేయాలని ఉందని తన మనసులోని మాటను బయట పెట్టింది. మొత్తానికి సౌత్ లో గొప్ప గొప్ప క్యారెక్టర్లు చేశానని చెప్పుకొచ్చింది.అయితే సౌత్‌లో కొన్ని సినిమాలు చేసి మంచి క్రేజ్ సంపాదించుకుని.. బాలీవుడ్‌కు వెళ్లాక అనేక మంది హీరోయిన్స్ ఇక్కడి సినిమాలను తక్కువ చేసి మాట్లాడుతుంటారు. ఇక్కడ క్రేజ్ తగ్గి అక్కడ గ్లామరస్ రోల్స్ చేస్తుంటారు. కానీ సౌత్ సినిమాలపై బురదజల్లుతంటారు. కానీ పూజ మాత్రం భిన్నమైన వైఖరిని తీసుకున్నారు. తన వ్యాఖ్యలతో అందరినీ ఆశ్చర్యపరిచారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM